**ప్రజల మాట ప్రగతి బాట**

## మల్కాజిగిరి నియోజకవర్గం



### గరుడ వాహన వైష్ణవిదేవిగా శారదాంబ అమ్మవారు

శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 4వ రోజు బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్, సైనిక్‌పురి శృంగేరి శంకరమఠం విజయ గణపతి దేవాలయంలో శారదాంబ అమ్మవారు గరుడ వాహన వైష్ణవిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

*– నేరేడ్‌మెట్, అక్టోబర్ 18*

### బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తాసీల్దార్ సైది రెడ్డి



నేరేడ్‌మెట్, అక్టోబర్ 18: మల్కాజిగిరి మండల డిప్యూటీ తాసీల్దార్‌గా సైది రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడికి వచ్చారు. అనంతరం ఆయన..ఆర్డీవో శ్యాంప్రకాష్ , తాసీల్దార్ వెంకటేశ్వర్లును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అర్హులైన ప్రక ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### ఆసరా ఆదుకుంటుంది..



వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పింఛన్‌లతో ఆదుకుంటున్నారు. ధరలు పెరగడంతో పాటు మందుల ఖర్చు పెరిగింది. ఇంట్లో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పుడు ఆసరా పింఛన్‌కు దరాఖాస్తు చేసుకున్నాను. సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. చాలా ఆనందంగా ఉంది.

*– పద్మ, అల్వాల్ 18*

### సీఎం కేసీఆర్ మాకు దేవుడు..



సీఎం కేసీఆర్ మాకు దేవుడులాంటి వారు. కొన ఊపిరి ఉన్నంతవరకు సీఎం కేసీఆర్ మాదేవుడు. ఖర్చుకుల చాలా ఇబ్బంది పడ్డాను. బీఆర్‌ఎస్ నాయకులు వచ్చి దరఖాస్తు చేసుకోమన్నారు. దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజులకే పింఛన్‌ను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. వారికి ధన్యవాదాలు.

*– మహాలక్ష్మి, అల్వాల్*

### దివ్యాంగుల ఆశా జ్యోతి సీఎం కేసీఆర్..



దివ్యాంగుల ఆశా జ్యోతి సీఎం కేసీఆర్. పుట్టుకతో దివ్యాంగురాలిగా చాలా ఇబ్బందులు పడుతున్నాను. శారీరక ఇబ్బందులతో పాటు ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పింఛన్ ఇస్తామని ప్రకటన రావడంతో మనసులో ఆనందం కలిగింది. అతి కష్టం మీద దరఖాస్తు చేసుకున్నాను. అంతే పింఛన్ మంజూరైంది. ప్రస్తుతం రూ.4,016 వస్తుంది. రానున్న రోజుల్లో రూ.6,016 పెంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో సంతోషంగా ఉంది.

*– నిర్మల, అల్వాల్*



అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు



గౌతంనగర్ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులకు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి..
- ఎన్నికల ప్రచారం, సమావేశాల్లో

**బీఆర్‌ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, అక్టోబర్ 18 : ప్రజా సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు గెలిపించాలని పార్టీ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌బండపై మోపిన ఆర్థిక భారాన్ని తగ్గించడానికి అర్హులైన వారికి రూ.400కే సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. కుటుంబానికి రూ.5లక్షల బీమా, పింఛన్ల పెంపు, తదితర వాటిని మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రకటించారని చెప్పారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని న్యూవిద్యానగర్‌లో యువకులతో సమావేశం నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం గౌతంనగర్ డివిజన్‌లో టీడీపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన కోమరయ్య, రాములుగౌడ్‌లకు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం తథ్యమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని అన్నా రు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషిచేస్తామన్నారు. డీసీఎం, ఆటో కార్మికుల కంటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. డీసీఎం, ఆటో కార్మికుల కుటుంబాలకు దుండిగల్‌లోని అరుంధతి దవాఖాన ద్వారా ఉచితంగా వైద్య చికిత్సలు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, గౌలికర్ రవీందర్, పేపర్ శ్రీను, టీడీపీ నుంచి పార్టీలో చేరిన కోమరయ్య, రాములుగౌడ్, రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు యూనియన్ అధ్యక్షుడు అత్తిమొని నాగేశ్‌కుమార్, మల్కాజిగిరి కమిటీ అధ్యక్షుడు సంతోష్‌గుప్తా, డీసీఎం స్టాండ్ అధ్యక్షుడు ఎం.శ్రీనుకుర్మా, ఉపాధ్యక్షుడు సిద్ధులు, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, యాగిరి, సత్తయ్య, మల్లేశ్, ఉప్పలయ్య నాయకులు కృష్ణ, గుప్త , తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్, న్యూవిద్యానగర్ కాలనీలో బీఆర్‌ఎస్ నాయకులతో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్న తెలంగాణ ట్రాన్స్‌పోర్టు యూనియన్ మల్కాజిగిరి నియోజకవర్గ కమిటీ నాయకులు

### నేడు గోపాల్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

మల్కాజిగిరి, అక్టోబర్ 19: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహిస్తున్నారు. మచ్చ బొల్లారం డివిజన్ గోపాల్‌నగర్ దగ్గర ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి, ఉచితంగా మందులను అందజేస్తామని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### రాజకీయ ప్రతినిధులతో సమావేశం

ఉప్పల్, అక్టోబర్ 18 : ఉప్పల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ ప్రతినిధులతో బుధవారం ఈఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అభ్యంతరాలు, సమస్యలపై చర్చించారు. ఈ మేరకు పలు అంశాలపై వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఓల్డ్ అల్వాల్‌లోని రామాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి డివిజన్‌లోని మండపంలో పూజలు నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

### అమ్మవారికి పూజలు

మల్కాజిగిరి/అల్వాల్, అక్టోబర్ 18 :ఓల్డ్ అల్వాల్‌లోని రామాలయం, మల్కాజిగిరి డివిజన్ న్యూ విద్యానగర్‌లోని అమ్మవారికి బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పూజలు నిర్వహించారు. అలాగే.. వెస్ట్ వెంకటాపురంలోని దేవాలయంలో అమ్మవారికి కార్పొరేటర్ సబితాకిశోర్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బద్దం పరశురాం రెడ్డి, అనిల్‌కిశోర్, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, డోలి రమేశ్, గౌలికర్ రవీందర్, పుదారి రాజేశ్‌కన్న, సుధాకర్ రెడ్డి, ఓంప్రకాష్ గౌడ్, సతీష్‌కుమార్, కిషోర్‌కుమార్, లక్ష్మణ్‌గౌడ్, బాలరాజు, అనంతచారి, సోమేశ్, పవన్, ప్రశాంత్, చంద్రకిరణ్, గుప్త తదితరులు పాల్గొన్నారు.